శ్రీరస్తు.
శ్రీ పరబ్రహ్మణేనమః.

చిన్న కామమ్మ కథ.

ఈగ్రంథము.

పండితులచే బరిష్కరింపఁబడి

యన్. వేణుగోపాలు మొదలియార్ గారిచే

శ్రీ రస్తు.

శ్రీ గురుభ్యోనమః

చిన్న కామమ్మ కథ.

శుభముకామమ్మా శుభముకామమ్మా కామమ్మ
శుభ మొందసామర్లకోటలోనమ్మా కామమ్మ
సుకపల్లలక్ష్మయ్య ముద్దుకూతురుగా కామమ్మ
వెంకమ్మగర్భాన జననమైనాదీ కామమ్మ
మాయదారికరువు నాడొచ్చెనమ్మ కామమ్మ
కరువులో తలిదండ్రి లైబోయినారు కామమ్మకు
పెత్తండ్రిరామన్న ప్రేమతో పెంచే రామన్న
పెత్తల్లివెంకమ్మ ప్రేమతో పెంచే కామమ్మ
పెంచిమేనల్లునికి పెండ్లి చేసెనుగా కామమ్మను
తిరుపాతిమారయ్య పెండ్లాడినాడు కామమ్మను
పెండ్లాడినా అయిదునెలలనాడైన మారయ్య
కాకినాడాలోను కలకటేరొద్దా మారయ్య
పెద్దబోయికొలువు తాకుదిరినాడు మారయ్య
నెలమాసువరహాలు తాజీతగాడూ మారయ్య
ఆరునెలలాకొలువు తానొల్చినాడు అక్కడను
దొరకు మారయ్యకు నొకమాటవచ్చె వకరోజు
చాలునుదొరగారు చాలుసీకొలువు దొరగారు
నాజీతమైనా నాకుయిప్పిస్తె దొరగారు
తిరిగి శామర్లకోట యింటికెళ్లుతాను దొరగారు
మారయ్యజీతాలు లెక్కజూచిరిగా ఆరోజు
ఆరునెలలా జీతమడిగిపుచ్చుకొని మారయ్య
ర కోట యింటికొచ్చెనుగా మారయ్య

చిన్న కామమ్మ కథ:

వాకిటికి ఆతల్లి యెదురుగుండొచ్చె చల్లమ్మ
ఏమొ స్త్రీవోకొడక యేలొచ్చినావూ మారయ్యా
కాకినాడాకొలువు చాలిపోయిందే చల్లమ్మ
చెన్నపట్నపుకొలువు నేవెళ్లుతానూ చల్లమ్మ
మాయదారి చెన్నపట్నమేగదరా మారయ్యా
చెన్నపట్నపుకొలువు మనకచ్చిరాదూ మారయ్యా
కిందటామీతండ్రి కొలువెళ్లినాడు పట్నమూ
ఆ చెన్నపట్నములోను చనిపోయినాడు మీతండ్రి
యంతలేదుతల్లి కొలువెళ్లుతానూ చల్లమ్మ
కాదనవద్దనగ సైనమైనాడు మారయ్యా
నిన్నుచూడగలేను క్షణముండలేనూ వోకొడుకా
నాపేరుచెప్పి తులసిమొక్కయ్యే చల్లమ్మ
నిత్యాము ముమ్మాటు నీళ్లుపొయ్యావే చల్లమ్మ
ఆతులసిమొక్కయిన బాగవుంటేను చల్లమ్మ
యిలలోన మారయ్య వున్నడనుకోవే చల్లమ్మ
ఆతులసి మొక్కయిన యెండిపోతేనూ చల్లమ్మ
యిలలోనమారయ్య లేదానుకోవే చల్లమ్మ
శనివారపురోజు వక్కప్రొద్దుంటె మారయ్యా
తలయంటితెలహార స్నానంబుచేసి మారయ్యా
మూడుసేర్లసముగ తిర్లక్కైతేనుగా దేవుడికి
కొత్తతోవతులైన కట్టుకున్నాడుగా మారయ్యా
వంటిపూటేతాను భోంచేసినాడు మారయ్యా
ఆదివారమునాడు ఇంటొద్దవుండే మారయ్యా
సోమవారమునాడు తెల్లారినట్లా మారయ్యా
తల్లిచల్లమ్మకు దండముపెట్టె మారయ్యా
క్షేమానని వెళ్లి లాభానరమ్మా మారయ్యా
తమ్ముడు రెడ్డికి తాసెప్పెనేమీ మారయ్యా
కాకినాడాగనుక సాగనంపెనుగా తమ్ముడు
కాకినాడారేవు వాడెక్కినాడూ మారయ్యా
నదిమీద ఆవాడ మూడురోజులునడిచే ఆవాడ
[illegible] మారయ్య-

తమ్ముడు రెడ్డిని తాచేరపిలిచి మారయ్య
పరిగెపిఠాపురము నీవెళ్ళగలవా రెడ్డన్న
మీావదినెగారిని నీవు పిల్చుకోస్తావా రెడ్డన్న
కండ్లచూడవలెను తీసుకోనిరమ్మా రెడ్డన్న
అన్నమాటింటానే తాపైనమాయా రెడ్డన్న
పరిగెపిఠాపురము పరుగువెళ్లెనుగా రెడ్డన్న
అప్పుడు కామమ్మ కలగన్నదేమీా ఆవేళ
శుక్రవారమునాడు తలనిండసమురే కామమ్మకు
జాలారుబండెకు జలకమాడిందో కామమ్మ
తూగుటుయ్యాలలో పవళించెనమ్మా కామమ్మ
ముగ్గురు దేవతలు వనగూడినారు ఆవేళ
కొంచెములో బత్యాలు కొనితెచ్చినాయా ఆవేళ
మాట్లాడి దేవతలు మాయమైనారూ ఆవేళ
తనపెనిమిటి మారయ్య కొలువెళ్ళినట్లా అక్కడను
ఆరునెల్లాకొలువు తాకుదిరినట్లా అక్కడనూ
అక్కడకొలువులే చాలించుకొని మారయ్య
ఆరునెల్లాజీతం అడిగిపుచ్చుకొని మారయ్య
సామర్లకోటకు తావచ్చినట్టూ మారయ్యా
తల్లిచల్లమ్మ తాయెదురుగొచ్చినట్లు చల్లమ్మ
యేమిరానాకొడుకా యేలొచ్చినావు మారయ్య
అమ్మరో చల్లమ్మ అమ్మ చల్లమ్మ చల్లమ్మ
కాకినాడాకొలువు చాలించుకొంటి చల్లమ్మ
చెన్నపట్ణపుకొలువు నేవెళ్లుతానే చల్లమ్మ
అప్పుడు చల్లమ్మ తాఅడలకుండా చల్లమ్మ
కిందటా మీాతండ్రి కొలువెళ్ళినాడూ పట్ణాము
ఆచెన్నపట్ణములోనె చనిపోయినాడు మీాతండ్రి
మాయదారి చెన్నపట్ణమేగదరా నాతండ్రి
చెన్నపట్ణపుకొలువు నీవెళ్ళవద్దు నాకొడుకా
కన్నతల్లిచల్లమ్మ యిట్లానిచెప్పె ఆవేళా
తల్లిమాటినకానె తాపైనమాయె మారయ్య
చెన్నపట్ణపు రేవు తాను దిగినట్లూ మారయ్య

చిన్న కామమ్మ కథ.

చెన్నపట్టపుకొలువు తాకుదిరినట్లూ మారయ్యా
నెలకై దువరహాలు తాజీతగాడూ మారయ్యా
చెన్నపట్టపుకొలువే కొన్నాళ్లుకొలిచి మారయ్యా
పూరిమీదతనకు భ్రమపారినట్లూ మారయ్యా
దొరవద్ద సెలవడిగి తాపైనమాయె మారయ్యా
కాకినాడరేవు తానుదిగినట్లూ మారయ్యా
మాయకడుపునొప్పి తాబుట్టినట్లు మారయ్యకూ
దారిలో మూడు లంకనాలుగా మారయ్యా
లంకనాలతోటి యింటికొచ్చెనుగా మారయ్యా
దారిలో అపశకునమంతా నాయెనేమీ మారయ్యా
వంటిమూలవాడు యెదురాయెనేమీ ఆవేళ
నాగుపాముఒకటి అడ్డముపడ్డదిగా మారయ్యకు
కొత్తకుండ అప్పుడు యెదురుపడిందిగా మారయ్యకు
ఆ అడవినంతనె తావదుగు పాయ అవేళా
వేపచెట్టునబల్లి తాబల్కినాదీ అవేళా
అయ్యొయ్యొఅంటను అశరీరిబల్కె అక్కడనూ
ఇన్ని శకునములుదాటి యింటికొచ్చెనుగా మారయ్యా
యింటికి రాగానె తల్లిచల్లమ్మ చల్లమ్మ
యేమిరాకొడుక యేమొచ్చినావు మారయ్యా
చెన్నపట్టపుకొలువు పయివచ్చినాదీ చల్లమ్మ
మీముకన్నులచూడ నేవచ్చినానే చల్లమ్మ
పడమటింట్లో నాకు పడక వెయ్యావే చల్లమ్మ
నీముద్దు కోడలిని పిలువనంపావే చల్లమ్మ
తమ్ముడు రెడ్డిని తాపిలిచినట్లా మారయ్యా
మీవదినెగారిని పిలుచుకొనిరమ్మ రెడ్డన్న
అన్నమాటింటూనే తాపైనమాయా రెడ్డన్న
చెన్నపట్టపు యేమయ్యానేమీ మారయ్యా
ఇటువంటికలలు నేగన్ననమ్మ అమ్మయ్యా
ఇదియేమికారణమొ నేనెరుగనమ్మ అమ్మయ్యా
నామెనిమిటి మారయ్యకు యేమివచ్చెనో అమ్మయ్యా
ఇదియేమిచోద్యము నేనెఱుగనమ్మా అమ్మయ్యా

నాకల తప్పదు నేనేమి సేతు అమ్మయ్యా
నాకు అయిదుపంట్లుఆయెను పెండ్లియాడి మారయ్యా
ఈవరకునాపెనిమిటిని నేనెరుగనమ్మ అమ్మయ్యా
నాపెత్తండ్రిరామన్న యేడ్లీనాడూ అమ్మయ్యా
నామరిదిరెడ్డన్న వచ్చేనో యేమో అమ్మయ్యా
వెఱ్ఱివెఱ్ఱికలలు నేగంటినమ్మ యీవేళ
ఇట్లు తనలోనె కలగని తల్లడిల్లుచును కామమ్మ
పెదతండ్రి రామయ్య కొలువుకొచ్చింది కామమ్మ
కలగంటిరామయ్య కలగంటినయ్యా రామయ్య
ఏమికలగన్నావు చెప్పవే నివు కామమ్మ
బ్రహ్మలోకానికు మనుమైనట్లు మారయ్యా
జూడరానిభూమి జూడకలగంటి రామయ్య
అగ్నికుండములోనె దూకకలగంటి రామయ్య
కుడిచేతిసిలాలు నిళ్ల కలగంటి రామయ్య
కుడికాళ్ళమెట్టలె ధరణిపైబడెనూ రామయ్య
అత్తిపానివ్రాసలదండ తెగినేలబడెనూ రామయ్య
నొష్టకుంకుమ నేలబడినట్లు రామయ్య
తొలసమ్మదగ్గర నోమునోచినట్లా రామయ్య
నాయొక్క పెనిమిటి మారయ్యగనుక రామయ్య
చచ్చినట్లు కలగంటినేనూ రామయ్య
ఆయొక్క కలలన్ని అబద్ధమనెను రామయ్య
రాత్రికాలముకలలు మతినుంచరాదూ కామమ్మ
ఆకురాలేకలలు వాటింపులేదూ కామమ్మ
నీయొక్క కన్యలు కలగంటెనమ్మ తగులమ్మ
సతివారికలలు తప్పేదిలేదూ రామయ్య
రేపుమధ్యాహ్నవేళకు నామరిదిరెడ్డి రెడ్డన్న
కబురువచ్చేవేళకు కదలిపోతాను రామయ్య
నాకలదప్పదు న్యాయమువినుము రామయ్య
ఇట్లు తాగన్నకలలన్ని చెప్పుచుండెనుగా కామమ్మ
రామయ్యనమ్మక తలయూచినాడు రామయ్య
యింతలో రెడ్డన్న యెదురాయెనేమీ ఆవేళ

చిన్న కామమ్మ కథ

ఇట్టినోము మనకచ్చిరాదె కామమ్మ
ఇట్టినోము నేనోచినానూ కామమ్మ
భూమిలోపలసిమామ అయిపోయినాడు కామమ్మ
మారయ్యవాళ్లుతా భాగుగానుంటెను కామమ్మ
వారాక్షి యీనోము నోచవచ్చునుగదా
కమలాక్షి యీనోము నోచవచ్చునే
కార్తికపౌర్ణాలు నీవుపుందువుతల్లి
వెధవముండల నోమునోచినానే అత్తమ్మ
ఇంతనోముఫలము యధికమానె అత్తమ్మ
వద్దనగ చెప్పగా నోముపట్టింది కామమ్మ
తనయీడుబాలులకు తలయంటబోయి కామమ్మ
బాలులతోటి బోంచేసినాది కామమ్మ
ఉదయప్రొద్దున బోజనముబెట్టి బాలులకు
మఱ్ఱిచెట్టుకు వుయ్యాలవేసె రెడ్డన్న
తూగుటుయ్యాలపై జాముతూగుంది
అస్తమానపుప్రొద్దు అవుడుచూచింది
పువ్వులపత్తర కోసుకొచ్చింది కామమ్మ
నేరేడుమారేడు మంచిపుష్పములు కామమ్మ
యెఱ్ఱగన్నేరు పూవులుకోసుకొచ్చించి కామమ్మ
అస్తమానపువేళలో యింటికొచ్చింది కామమ్మ
ఆడబిడ్డసీతమ్మ స్నానముచేసి యింట్లోను
ఇల్లలికిముగ్గులు యింపుతోబెట్టె సీతమ్మ
అల్లతద్దినోముకు యేకువడిగినాది కామమ్మ
తలయంటిస్నానము సొంపుతోచేసె కామమ్మ
పచ్చనిపసుపుదా బూచిచీరగట్టె కామమ్మ
గౌరిదేవిని గొబ్బుతోనిలిపె కామమ్మ
ప్రీతితోఅప్పుడు పూజించినాది కామమ్మ
బ్రాహ్మణునియొక్కని బిలిపించినాది కామమ్మ
నోముకథలన్ని చెప్పమన్నాది బ్రాహ్మణుని
అక్షింతలిచ్చిదా వింటుయున్నాది కామమ్మ
పడమటింటిలో కల్లంతెలాయె అప్పుడు కామమ్మ

అయ్యయ్యోమారయ్యా యనిఏడ్చినాడు రెడ్డన్న
ఘోరఘోరమున తాదుఃఖించినాడు రెడ్డన్న
అట్లతద్దినోము కురుచాయనమ్మ కామమ్మ
మీయన్నదేహము యెట్లుయున్నాది ఓమరిది
మాయన్నచోటున మాటఅణిగెను కామమ్మ
వచ్చెప్రాణముగాదు పొయ్యెప్రాణమే కామమ్మ
పూర్వపుణ్యఫలము యిదియున్నది కామమ్మ
చాలించుబ్రాహ్మణ చాలించుమయ్యా నీకథలు
పప్పుబియ్యమిచ్చి బ్రాహ్మణునిబంపె కామమ్మ
గౌరిదేవుని బట్టనంగ నగవిప్పె కామమ్మ
నోమునోచిననూలు మెడవేసినాది కామమ్మ
మారయ్యయుండేటి యింటికొచ్చె కామమ్మ
ముత్యాలనోటితో ముచ్చటలాడు నాసామి
పగడాలకంటితో పాతిమాడయ్యా నాసామి
వొంటరిగానీకు నిద్రపట్టిందా నాసామి
ఈడుజోడుగానే యుంటువనుకొంటి నాసామి
ఈడీడిచిజోడీడిచి నీవువెళ్లుతావా నాసామి
ననువిడిచిపొయ్యేది న్యాయమా నాసామి
విష్ణుమాయలచేత వింతకటాయె నాసామి
బ్రహ్మమాయచేత బలాయెనే నాబ్రతుకు
అన్యాయబ్రహ్మ తా ఆకుచించెనే యిప్పుడు
పాపిష్టియాబ్రహ్మ బడగొట్టెనిపుడు నాసామి
నీపుణ్యభాగ్యాలు నేనెరుగనయ్యో నాసామి
చిన్ననాడునన్ను బెండ్లాడినావె నాసామి
కంకణముగట్టిన ఘనుడెరుగనేమి నాసామి
బ్రహ్మముళ్లువేసిన సామినెరగలేనె నాసామి
పెండ్లయినమైదేండ్ల కొలువెళ్లినావె నాసామి
ఏడేండ్లకైనాను యిచటికిరాలేదు నాసామి
వచ్చినగానిమంచమెక్కలేదె నాసామి
యీడెరిగిమైదేండ్లు యింటనున్నావే నాసామి
అయ్యయ్యోనాసామి అన్యాయమాయనె నాసామి

చిన్న కామమ్మ కథ.

అప్పుడుకులవారి నందరినిబిలచింది కామమ్మ
దర్భవేసిదా నట్టింటపరచెను కామమ్మ
నారాయణయనుచు కిందదింపింది మారయ్యను
పెనిమిటికియప్పుడు పారిపోయి కామమ్మ
రామతొలసినైన కోసుకొచ్చింది కామమ్మ
తులసితీర్థము యప్పుడిచ్చింది కామమ్మ
తెల్లవారిజూచి మరిగిపోయెనె మారయ్య
నారాయణయని నవ్వుకొన్నాది కామమ్మ
హరినామకీర్తనలు పాడుచున్నాది కామమ్మ
అత్తచల్లమ్మ అడలసాగింది చల్లమ్మ
ఎందుకేడుస్తావు యెఱ్ఱిబట్టి అత్తమ్మ
యెన్నాళ్ళుయేడ్చినా కొడుకురాడు అత్తమ్మ
చచ్చినకొడుకు మరలవస్తుడా అత్తమ్మ
ఏడువకుఏడువకు యెఱ్ఱినామరది రెడ్డన్న
యెన్నిధినములకేడ్చినా మీయన్నరాడు రెడ్డన్న
భూమిలోవీసము జాగయిప్పించు రెడ్డన్న
అగ్నిహోత్రమునకు దయసేయుమయ్యా రెడ్డన్న
ఇట్టిబుద్ధినీకు యేలగలిగింది కామమ్మ
వెఱ్ఱిబుద్ధియేల నీకుతోచనే కామమ్మ
చచ్చినవారితో చచ్చేవారెవరే కామమ్మ
బ్రతికినవారితో బ్రతికేవారెవరే కామమ్మ
మాయన్నభాగ్యము మేమితిన్నావు కామమ్మ
మాయన్నవస్త్రము ఏమిగట్టితివి కామమ్మ
మాయన్నలాగున నిన్నుజూచెదము కామమ్మ
అన్నవస్త్రమున కేమికొదవ కామమ్మ
వెధవవిభవము మీరారుజూడవలెనా వోమరిది
పట్టెడుబొట్టుంటె పదిలక్షలయ్యా వోమరిది
పసుపుకుంకుములేక గడియయుండలేను వోమరిది
పోయినకుంకుములేక గడియయుండలేను వోమరిది
పదిఏండ్లుండినా పడకమానెను గుణ్ణాన
కంపినికయిదా నడుస్తున్నాది రాజ్యములో.

కాకినాడాయందు కలెక టేరుంటె కామమ్మా
కలకటరుదొరగారు మహాచెడ్డవాడు కామమ్మా
అగ్నిగుండమునకు సెలవివ్వడమ్మా కామమ్మా
బ్రతికేవారికిమీకు బయాలుగనుక పోదురిది
చచ్చేదానికినాకు భయములేదు పోదురిది
మనకోటకస్తాను శెలవుగావలెను కామమ్మా
కోటలోకియపుడు బయలుదేరెను కామమ్మా
కస్తానుదొరసాని నాగమ్మగనుక యప్పుడు
బండెక్కిదొరసాని ఎదురుగవచ్చెను యప్పుడు
ఏవూరువపల్లె ఎవరికోడలు చిన్నదాన
యెవరింటపడుచుదా యెవరికోడలు చిన్నదాన
సుకపట్లవారాడ పడుచునన్నాది కామమ్మా
స్థిరముగతిరపతోరి కోడలనునేను దొరసాని
నాయొక్కపెనిమిటి చనిపోయినాడు దొరసాని
అగ్నిగుండముల త్రొక్కించవమ్మా దొరసాని
ఇట్టిబుద్ధినీకు ఏలకలిగెను కామమ్మా
రెండుకత్తులభూమి మాన్యమిస్తానె కామమ్మా
నీవుకోరినచీరలు కొనిపెట్టుతానె కామమ్మా
అన్నవస్త్రానికి ఆసించలేదూ దొరసాని
మళ్ళుమాన్యాలయిన మాకేమిసేయా దొరసాని
మాకుపట్లైతె బొట్టుంటె పదిలక్షలమ్మా దొరసాని
పసుపుకుంకుమలేక ఘడియయేగలేను దొరసాని
నీకుపసుపుకుంకుమమీద ప్రేమలుంటె కామమ్మా
నీమరిదిరెడ్డికి నీవుంచుకోవే కామమ్మా
రెడ్డినినిచ్చి పెండ్లి చేసెను కామమ్మా
మారయ్యకిచ్చేది మూడువరహాలు జీతాము
మారయ్యజీతాము రెడ్డికిప్పించెద కామమ్మా
నారాయణాంటను చెవులుమూసుకొనె కామమ్మా
నీతికారణమా జాతికారణమా దొరసాని
కులముకారణమా గుణముకాలణమా దొరసాని
మారుమనుమూపెండ్లి మాయింటలేదే దొరసాని

(3) చిన్న కామమ్మ కథ.

యేడుమనుములదాక నీయింటకద్దు దొరసాని
నీకూతురురుక్మిణిని గట్టమన్నాది కామమ్మా
మనిపుండెసత్యాలు చూపుతున్నాను దొరసాని
యిలమీదనాసత్య మికజూడవమ్మ దొరసాని
ఇంతలోమాయకడుపునొప్పి కనిపించినాది దొరసానికి
జగిజావకజాము కష్టపడ్డానే దొరసాని
నిలుపునప్రాణాలు పోగొట్టినాది దొరసానికి
కోటలోకొస్తాను దొరగారువినెను యీమాట
చెల్లుచెల్లునేకామమ్మా నీకుచెల్లునమ్మా కామమ్మా
జగతిలోఎవింతపతివ్రతరాకాట మెరుగము కామమ్మా
పోయినప్రాణాలు బొందికొనెను కామమ్మా
మాకోటలోవున్నావి చావతాళ్ళమ్మా కామమ్మా
చావతాళ్లుగట్టి గళ్లుగట్టింతూ కామమ్మా
వకయేడుతిరునాల నీకుచేయిస్తా కామమ్మా
కొబ్బెరబెల్లాలు కొండరటిపండ్లు కామమ్మా
ఆదివారమునాడు ఫలహారమిస్తు కామమ్మా
చెన్నపట్ణపుకోరల శలవుతెచ్చుకో గుణ్ణానికి
మంచిగంధపుచెక్క మణుగునిస్తాను గుణ్ణానికి
తెప్పునకేకేసి లేచికూర్చుండె దొరసాని
ంగొంగిసలాము చేయసాగెను దొరసాని
మనిపుండగానాకు దండంపెట్టొద్దు దొరసాని
నేనుచచ్చినతరువాత దండంపెట్టండి దొరసాని
లముబెస్తరేమీ గుణమెంచబోరు ప్రజలైన
రిగిసామర్లకోట యించికొచ్చింది కామమ్మా
చ్చినశవాన్ని కూర్చుండబెట్టి పెనిమిటిని
లయంటితలహార స్నానంబుచేసె పెనిమిటికి
రుమణితిరుచూర్ణం తీరుగానుంచి పెనిమిటికి
ంచిగంధముతీసి మారయ్యకుపూసి కామమ్మా
త్తిరుసంపంగి నూనెపూసింది కామమ్మా
ంచుదోవతులు మొలకుగట్టింది పెనిమిటికి
ోష్ట మొలతాడు మొలనుగట్టింది పెనిమిటికి

మారయ్యారుమాల తాదీసుకొనెను కామమ్మా
మారయ్యాశిగబొందు తామెడనువేశే కామమ్మా
పట్టుమంచము వాల్చి పరపమరచి కామమ్మా
పరుపునసంపంగి పూలుపరిచింది కామమ్మా
పట్టెమంచముమీద పారుండబెట్టి నెనిమిటిని
పన్నీరుజల్లాని నైచల్లినాని కామమ్మా
పగకాళ్ళదుప్పటి నైనిండగప్పె కామమ్మా
పగ్గాముగ్గకా నివుండవయ్యా మారయ్యా
పాపిష్టియీధొరలు పడవ్వరేమీ కుండాన
నేనుచెన్నపట్ణంబోయి శెలవు తెస్తాను మారయ్యా
తలవుదగ్గిరతీసి తాళాలువేసె కామమ్మా
కుంపిణీసురాయి చాలపెట్టింది కామమ్మా
మంత్రిమావాటోరి ఆజ్ఞలుంచింది కామమ్మా
గురువుఆచార్యుల ఆజ్ఞలుంచింది కామమ్మా
తలుపుతాళాలైన తీస్తెనుమీరు అత్తమ్మా
మారయ్యానెక్కడ పండించితేనుగా యిక్కడనూ
పిలువ పేరులేకుండ చేసెనన్నాది కామమ్మా
రావోయిరెడ్డన్న నాచిన్నమరది రెడ్డన్న
కట్టంటిపైనాలు కాకినాడకుగా రెడ్డన్న
పెత్తండ్రిరామన్న పైనమన్నాది కామమ్మా
పినతండ్రిగురువన్న పైనమన్నాది కామమ్మా
మేనమామకృష్ణమ్మ పైనమన్నాది కామమ్మా
అంతకట్టండిపైనాలు కాకినాడాకుగా మీరంత
కాకినాడాకునివు యటబోతావే కామమ్మా
అల్లతద్దెవాన మహాకురిచెనమ్మ కామమ్మా
యేరలూనుకోరులూను యేకమైనాది కామమ్మా
కొంత కాలవలన్ని తర్లివచ్చె కామమ్మా
భీమొరపుకాలవ నిండియున్నాది కామమ్మా
యీటవేసినగాని నాటకున్నది ఆకాలువ
తాళ్లువేసినగాని పాతియ్యదమ్మా కామమ్మా
వడ్డుమీదగంగ పొర్లుచున్నాది కామమ్మా

చిన్న కామమ్మ కథ.

దోనెలులేవమ్మ సంగవులేవ్వూ కామమ్మా
బ్రతికేవాండ్లుగనుక భయాలుమీకు రెడ్డన్న
చచ్చేవాండ్లకుమాకు భయాలుయేమి రెడ్డన్న
నామాటవినవే నాసతికామమ్మా కామమ్మా
కలకటేరు మహాచెడ్డవాడె కామమ్మా
భూమిలోగుండానికి సెలవివడమ్మా దొరగారు
పెదపాటియెర్రప్ప మాలవాడుగా యెర్రప్ప
ఆపెదపాటియెర్రప్ప పెండ్లి పెండ్లాము చిన్నమ్మా
ఆరుయేండ్లపట్టి యేలకున్నాడు చిన్నమ్మను
కుంపిణీకొలువులో తానున్నాడు యెర్రప్ప
గండికోటకాడ జగడానికెళ్ళె యెర్రప్ప
రణముగడిచెడివాడు వస్తువున్నాడు యెర్రప్ప
దోవలోఅంబోతు పొడచిచంపింది యెర్రప్పను
ఆయెర్రప్పభార్య చిన్నమ్మగనుక చిన్నమ్మా
కలకటేరొద్దకి శెలవుకెళ్ళింది చిన్నమ్మా
భూమిలోవిసము జాగయిమ్మనెను దొరగారిని
మాలదానికేమి గుండాలుయేమి దుబాసి
ఆమాటచిన్నమా చెవులబడ్డదిగా చిన్నమ్మా
జాతులోరితోట పనులేమినాకు దుబాసి
మా వాటివారితో మాటలున్నవిగా నాకైన
కోపగించక తానువస్తువున్నాది చిన్నమ్మా
అంతకలకటే రామన్నడంటే అక్కడెను
యేమేమిసత్యాలు జూపుతుందేమి దుబాసి
నేనడిగినపరిక్ష యిస్తుందయేమి చిన్నమ్మా
అడిగినపరీక్ష యివ్వగలదయ్యా చిన్నమ్మా
వంద్రబొగ్గులుతెచ్చి పోగుపోయించి దొరగారు
కంమర్లపిలిపించి కొలిమిబెట్టించి దొరగారు
జోడుపిరంగిగుండ్ళు కాలేసినాకే కొలుమలలో
కాలేటిఆగుండ్ళు చేతబట్టించి దొరగారు
ఎంటివాచిన్నమ్మా వివరంబుగాను చిన్నమ్మా
భూమిలోనిసత్య మికచూడవలె చిన్నమ్మా

వెన్నముద్దలవలె యెగరయ్యేను నేను ఈగుంళ్ళు
ఆమాటలకప్పుడు ఘల్లుననవ్వె చిన్నమ్మా
కాలేటిసూర్యుడా దండమన్నాది చిన్నమ్మా
నాపాలిటియెఱ్ఱప్ప। యెక్కడున్నావు యెఱ్ఱప్ప
వెయ్యేమునిచిన్నమ్మ। దోసిలేపట్టె ఆగుండ్ళు
యెంచియేడుమాల్లు యెగరేసినాది ఆగుండ్ళు
సరివిస్త్రైఆగుండ్ళు మింగుతానయ్యా దొరగారు
చేతిలోఆగుండ్ళు పసుపుగానలిపె చిన్నమ్మా
అప్పుడుగుండానికి శెలవిచ్చినాడు దొరగారు
ఆలాగుననన్ను కష్టపెట్టుతానే కామమ్మా
బ్రతికేవాండ్లకు బయాలుగనుక రెడ్డన్న
చచ్చేవారికిమాకు భయాలుయేమి రెడ్డన్న
పావులపెట్టయిన పసుపుగొన్నాది కామమ్మా
వాకిటవుండాది మండపరోలూ కామమ్మా
పసుపుకొట్టుతాతల్లి పాటపాడింది కామమ్మా
కొట్టినపసుపంతా తోడుకొన్నాది కామమ్మా
అడ్డెడక్షింతలూ తాజేసినాది కామమ్మా
కోటబొమ్మంచుల చీరగట్టింది కామమ్మా
అందానికద్దాల రవికెదొడగింది కామమ్మా
నిమ్మకాయలుభరిణె చేతబట్టింది కామమ్మా
అడ్డెడక్షింతలు వడగట్టినాది కామమ్మా
సురకత్తిరుమాల చాతబట్టింది కామమ్మా
ముందరకామమ్మ విడిబడ్డదేమీ కామమ్మా
భీమొరపుకాలువ వొడ్డుకొచ్చింది కామమ్మా
వడ్డుమీదనెగంగ పొర్లుచున్నదిగా కాలువ
పొంగేటిగంగను కండ్లచూచింది కాలువ
పాదియ్యెగంగప్ప పాదియ్యెనమ్మ గంగప్ప
చెలిమితోనికు చెల్లనుగాదా గంగప్ప
మలవారింటను ఏపుట్టినావే గంగప్ప
బెస్తవారింటను నేపుట్టినానే గంగప్ప
బెస్తకులమాయబెరునికు చూడకె గంగప్ప

చిన్న కామమ్మ కథ.

తోలాక టన్మానతితోడబుట్టితి గంగప్ప
నీమరిదిమారయ్య చనిపోయినాడె గంగప్ప
నేనుకలకశేరొద్దికి శెలవుకెళ్లుతానూ గంగప్ప
అడ్డదక్షింతలు కాలువలోవేసె కామమ్మా
నిమ్మకాయలభరిణ కాలవలోవేసె కామమ్మా
పట్టెంచుపోగునూళ్లు కాలవలోవేసె కామమ్మా
అప్పొడుకరకంచు చీరైనకాసెబోసింది కామమ్మా
పెదతండ్రిపినతండ్రి చేరవచ్చ్యారూ ఆవెనుక
మేనమామతనమరిది చేరవచ్చిరిగా అక్కడి?
కాలేటిసూర్యుడా దండమన్నాది సూర్యునికి.
మేముతొక్కినభూదేవికి తొండుగావమ్మా భూదేని
వేడుకతో వెంకటేశ్వరునిదలచింది కామమ్మా
ప్రేమతో భీమలింగానికిమొక్కి కామమ్మా
కరకంచుచీరైన కాసెబోసింది కామమ్మా
హరినారాయణన్నది అడ్డపడ్డాడీ కాలువలో
నీలమండలోతుదాటిపోయింది కాలువ
వెనకాన పెదతండ్రి కందాకపోయె ఆకాలువా
మరిదిరెడ్డన్నకూ మరిఅందమూయె ఆకాలువ
అవతలొడ్డుకుపోయి ఘల్లునానవ్వే కామమ్మా
రాపోయిరెడ్డన్న నాచిన్నమరిది రెడ్డన్న
నీసత్యముండంగ నీవెళ్లినావే కామమ్మా
పడవలులేవమ్మ నంగడులులేవూ కామమ్మా
మేమెట్లువత్తుము నాతికామమ్మా కామమ్మా
మీరువెళ్ళలోనానేటి నీరుగోతులుగా వోమరిదీ
బెస్తబిడ్డలైతే యీదుకొనిరండి మీరైన
యీతగొట్టామాకు చేతగాదమ్మ కామమ్మా
ఒంయతెప్పలురెండు కనిపించినాదీ కామమ్మా
మరిదిరెడ్డన్న తెప్పగట్టెగా రెడ్డన్న
పెదతండ్రిపినతండ్రి మేనమామలుగా ఆవేళ
మూడుగడియలకు కాకినాడావెళ్లిందీ కామమ్మా
మొల్లానేకలకశేరు మేడకెళ్లిందీ కామామ్మ

కొత్వాలుసోమన్న యెదురుగుండొచ్చె సోమన్న
చెలిమితొసకు నేచెల్లలనుగా నాసోమన్న
దొరతొనొకమాట చెప్పంగగలవా సోమన్న
మాబాగునన్నాడు మంచిదన్నాడు సోమన్న
మేడమీదనుంచి దొరగారుజూచె కామమ్మా
ఆడకూతురుగా యేమకొచ్చింది దుబాసి
యేమివరవాన మడుగుమన్నాడు దొరగారు
చెంగయ్యదుబాసి పరుగునొచ్చెనుగా దుబాసి
యేమెచిన్నదాన యేమొచ్చినావు చిన్నదాన
యేవూరుయేపల్లె యెవరుపేరు చిన్నదాన
కాపురం సామర్లకోటయన్నదిగా కామమ్మా
సుకపట్ల వారాడపడుచునన్నాది కామమ్మా
స్థిరమైన తిరుపతొరికోడలను నేను చెంగయ్యా
నాకుభూమిలోపెనిమిటి చనిపోయినాడు చెంగయ్యా
నేనుభూమిలో వీసముజాగడగవస్తి చెంగియ్యా
ఆమాటదొరతొటి తాచెప్పినాడు చెంగయ్యా
కామమ్మనెదటికి పిలిపించినాడే దొరగారు
యేమెచిన్నదాన యేమొచ్చినావూ చిన్నదాన
నాపెద్దబోయిడు ఘనుడుమారయ్యా మారయ్యా
మూడునెల్లారజ తీసుకొన్నాడూ పట్ణములో
మా దేశమునకువస్తానే చనిపోయినాడు మారయ్యా
ఆమారయ్యభార్య కామమ్మనేను దొరగారు
భూమిలోవీసము జాగయిప్పించు గుండానికి
రెండుయిల్లుజాగ యిప్పించుమనేను దొరగారు
ఇంట్లోనుగావయ్యా వాకిళ్లగావు దొరగారు
మీజాతిన్యాయాన గుండాలులేవుదొరగారు
తెల్లగన్యాయములోను గుండాలుగలవు దొరగారు
తూర్పురాజ్యాన గుండాలుతరుచు దొరగారు
రెండునిలువులపొడుగు త్రవ్వుతారయ్యా దొరగారు
త్రవ్వేటిగుండములో కలపతిత్తేరూ దొరగారు
అగ్నిహోత్రములైన అంటించుతారు గుండములో

చిన్న కామమ్మ కథ.

నూనెసిద్దలువారు పగులపోసేరు గుండాన
భగాభగామంటలు మండుతున్నావి గుండామూ
మండేటిమంటలో మరిదూకుతారూ దొరగారు
అగ్నిలోపడితేనూ అవస్తగాదా దుబాసి
నీకుఅగ్నిలోబడియేటి అన్యాయమేమీ కాకామ్మా
నిప్పులోబడియేటి అన్యాయమేమికామమ్మా
మంటలోబడియేటి మర్యాదలేమీ కామమ్మా
నాకుపట్టెడెబొట్టుంటె పదిలక్షలయ్యా దొరగారు
పసుపుకుంకుమలేక ఘడియయేగ లేనూ దొరగారు
నీకుపసుపుకుంకముమీద ప్రేమలుంటెనే కామమ్మా
మీబెస్తవర్ణాన మారుమనుముంది కామమ్మా
మారుమనుములపెండ్లి చేయించుతాను కామమ్మా
మారయ్యకన్నాను మంచివాన్నిగా కామమ్మ
మంచివాన్నిగాను మరిచూచుకోవె కామమ్మ
పట్టినాఖర్చిచ్చి పెండ్లిచేయిస్తా కామమ్మ
నారాయణాంటను చెవులుమూసుకొనె కామమ్మ
ఘక్కునీరల బద్దలైపోనూ దొరగారు
నావంటిబిడ్డలు వున్నారాతేరా నీకైనా
మారుమనుములపెండ్లి మాయింటలేదు దొరగారు
యేడుమనుములదాక మీయింటగలదు దొరగారు
నీకూతురుకమ్మణిని కట్టుకున్నాద మారుమనువు
దొరచస్తె దొరసాన్ని కట్టుకుంటారా మీయింట
అయితెంవుచస్తె నీభార్య మారుమనుముగ దొరగారు
పెండ్లిచేసుకొని బాగావుంటాదా దొరసాని
యీబెస్తదొచ్చి యేలమాట్లాడె నన్నయిన
బంగారుకోటలో రనగమనలేరూ నన్నయిన
వత్యాయితిమ్మరాజు అనలేడు నన్నయిన
శుకపట్లమాదవారాయడగ లేదూ నన్నయిన
యంతేనన్నుయెదురాడలేదు నన్నయిన
యీబెస్తవొచ్చి యెంతమాట్లాడే నన్నయిన
పన్నెండుపారాలు అప్పగించండి దుబాసి

పైనవచ్చి బెత్తమాడించమనెను దొరగారు
ఆమాటకామమ్మ చెవులవిన్నాది కామమ్మ
మరివక్క పారా వుండుమంటాది కామమ్మ
పారాలోవుంటే నాకేమిభయము దుబాసి
పారావాండ్లనునిమ్మదొరలు పట్టెయ్యగలను నేనైన
మెట్టగాకాలేటి యేటిసుకలోకి ఆవేళ
కామమ్మనప్పుడు తీసుకెళ్లిరిగా కామమ్మ
ఏడురోజులదాక తాసీరుచేసె కామమ్మను
అన్నహారములులేవు దాహాలులేవు కామమ్మ
పెదతండ్రిరానమ్మ పాలుతెచ్చిచ్చె కామమ్మకు
పాలుదాహానికి పుచ్చుకోపాయా కామమ్మ
మేడమీదనుంచి దొరగారుజూచి దొరగారు
పాలుతాగితేను ఏదిసత్యమేమీ దుబాసికి
ఆమాటలాతల్లి కాకలింపాయె అక్కడికి
తెచ్చినపాలన్ని పినతండ్రికిచ్చె కామమ్మ
పండుటాకులకట్ట తెచ్చియిచ్చెనుగా తనమరిది
పండుటాకులకట్ట తీసుకపోయె కామమ్మ
మేడిమీదనుంచి దొరగారుజూచి దొరగారు
ఆకుబద్దాతింటె దీనిసత్యమేమీ దుబాసి
ఆకుతిని ఆరుసంవత్సరములు బ్రతుకొచ్చు కామమ్మ
ఆమాటలాతల్లి కాకలింపాయె అక్కడికి
తెచ్చినఆకులు పెదతండ్రికిచ్చె కామమ్మ
ఉత్తపసుపునీళ్ళతోను బ్రతుకుతున్నాది కామమ్మకు
పెత్తండ్రిగామన్న గొడుగుబట్టెనుగా కామమ్మకు
గొడుగునీడలోవుంటె దానిసత్యమేమీ దుబాసి
ఆమాటలప్పుడు ఆకలింపాయె కామమ్మకు
అప్పుడుపట్టిన గొడుగులుతీసినాది కామమ్మ
అంతకంతకుదేహ ముగ్గాలమాయె కామమ్మకు
నిమ్మబండ్లచాయా వస్తువున్నాది కామమ్మకు
తొడిగినరవికలు పిగిలిపోతుండె కామమ్మకు
మెళ్ళోనువకనాను తిరుగకున్నాది కామమ్మకు

చేతులోగాజులు చిట్లుపోతుండె కామమ్మను
అప్పుడుకామమ్మ మరిదినిపిలిపించినాడు దొరగారు
అక్కడమారయ్యను తెగలవేసినారా వో రెడ్డి
అక్కడమాఅన్నను పంపించలేదూ దొరగారు
తలుపుదగ్గెరపెట్టి తాళాలువేసె మావదినె
ఇదిగాక కుంభిణీదురాయి చాలపెట్టిందిగా
మంత్రిమానోటోరి ఆజ్ఞలుంచింది మావదినె
యింగిలీసునతాను మాటచెప్పనుగా దొరగారు
నీనిఆజ్ఞలకుమనము నిలిచివుండెదాము దుబాసి
సామర్లకోటకూ జాబంపమనెనూ దొరగారు
కొత్వాలునరసయ్య పేరట్రాసే జాబులుగ
తెల్లవారేవరకు జాబొచ్చెనేమీ అక్కడకు
కొత్వాలునరసయ్య జాబుచదివెనుగ నరసయ్య
తలుపుతాళాలైన పగలగొట్టిరిగా ఆవేళ
అక్కడికియురువైనాలుగు రోజులాయెనుగా అక్కడికి
నగ్గకామగ్గకా అట్టెవున్నాడూ మారయ్య
దాదినిమ్మలోను పండించినారు మారయ్యను
మారయ్యనక్కడ పండించగానె కామమ్మ
పారాలోకామమ్మ ప్రాణముపోయె కామమ్మకు
నారాయణన్నది ప్రాణమొదిలింది కామమ్మ
పెత్తండ్రిపినతండ్రి అడలసాగిరిగ ఆవేళ
మరిది రెడ్డన్న మరిఅడలసాగె రెడ్డన్న
అక్కడమాయన్న అయిపోయెనేమి రాజ్యములో
యిక్కడ మావదినెనూడవెళ్ళెనుగ యీవేళ
ఘోరుఘోరునతాను ముఖపసుతాడూ రెడ్డన్న
మేడమీదనుంచి దొరగారుచూచి దొరగారు
వొంగిలిఅన్నములు తింటువున్నాది దుబాసి
అన్నములులేవయ్య ఆహారాలులేవూ దొరగారు
పారాఅన్నములు మెక్కడున్నాది దొరగారు
అన్నములులేకుంటె చిక్కదురుకదా దుబాసి
నువ్వునీళ్ళతోటె బ్రతుకుతున్నాది కామమ్మ

ఇప్పుడు ప్రాణము పోయెనని దుఃఖపడుతాడు ఆ రెడ్డి
అన్నములు లేకనె ప్రాణాలు కడబట్లనూ దుబాసి
అప్పుడు రెడ్డిని పిలిపించినాడూ దొరగారు
అన్నములు లేకనే ప్రాణాలుకడబట్టలోను వో రెడ్డి
ఉడుకుజావబోసి బ్రతికించుకోండి కామమ్మ
ప్రాణము లేకుంటె మారయ్యతోటి తగవెయ్యమనెను
పెత్తండ్రిరామన్న చేయిజాచినాడు కామమ్మ
చేతులోదాతవులు ఆడలేదయ్యా రెడ్డన్న
పెత్తండ్రిపినతండ్రి యెత్తుకున్నారూ కామమ్మని
మరిది రెడ్డన్న వుల్లెడబట్టెగా కామమ్మ
మూటుకోసులవేలమారము ఎత్తుకొచ్చిరి కామమ్మని
సొప్పురసోమన్న కుడికాడదింపె కామమ్మను
తెప్పునకేకేసి లేచికూర్చుండె కామమ్మ
దేవాలుయేదిరా పారాలుయేమి పినబాబు
యీవేళదాకలు యిందెల్లినావే కామమ్మ
బ్రహ్మపట్టందాక నేమూడపోతి పెదబాబు
ఆబ్రహ్మదేవుడు శెలవిచ్చెనేమి పెదబాబు
మారయ్యనక్కడా పంపించినాడూ అక్కడనూ
దాదినిమ్మలోను పంపించినాడూ రామన్న
మారయ్యతోటళ్ళు మాల్లాడివస్తి రామన్న
యీవూరికధికారి యెవ్వరన్నాది కామమ్మా
పెదరెడ్డిపాపయ్య పెద్దకామమ్మా
పెదరెడ్డి పాపయ్యగారింటికెళ్ళె కామమ్మా
మానాటిలోకల్ల నిమాటగొప్ప పాపయ్య
చెలిమికోను నీచెల్లెనుగా పాపయ్య
త్రవ్వించుగున్నాలు తాళ్ళలోతుగా పాపయ్య
త్రవిస్తెగున్నాలు త్రవ్వించగలరు కామమ్మ
పైనజాతులోరి కెరుకజేసినానా కామమ్మ
యెక్కడికిపోతేను రాలేను నేనూ కామమ్మ
నాకారుయేండ్లాయెను నాకాళ్లువిరిగింది కామమ్మ
పనివుంటెబండెక్కి బజారుకెల్లా కామమ్మ

పోయిన నీ కాళ్లు పుష్టియిస్తాను పాపయ్యా
నాకు వీరిశలవేమీ దారిశలవేమీ పాపయ్యా
నేను గన్నపట్ణం వెళ్ళి శెలవు తెస్తాను పాపయ్యా
యేడో రోజుకూ తిరిగివస్తాను యింటికిని
యీ యేడురోజులకు నీ కాళ్లువస్తాది పాపయ్యా
సామర్లకోటలోనుంచి ఖబురంబుతాను నీకైన
సామర్లకోటకు నడచివస్తావు పొమ్మనెను
తిరిగి సామర్లకోట యింటికొచ్చింది కామమ్మ
మారయ్య కాష్టంకాడకెళ్ళింది కామమ్మ
ఇంత మారయ్య కాష్టము యెలుగుతున్నవి అప్పటికి
మంటలో వకజాము కౌగిలించింది కామమ్మ
యెంతచల్లగవుంది నీ పూలవనమూ మారయ్యా
యెంతబాగావుంది నీ జాజివనమూ మారయ్యా
మూడో దోసిళ్ళగ్ని వడగట్టినాది కామమ్మ
సామర్లకోట నడివీధికొచ్చె కామమ్మ
కొత్తపిడతానొకటి తెప్పించినాది కామమ్మ
వాళ్ళొదిలగ్ని పిడతలవుంటే కామమ్మ
గట్టిగా ఆకోక కాలకున్నది కామమ్మకు
రాగికొమ్మవకటి తెప్పించినాది కామమ్మ
నిప్పులో ఆకొమ్మ పూడ్చిపెట్టింది కామమ్మ
నా సత్యముంటేను ఈకొమ్మ బ్రతుకూ పెదబాబూ
వకనాడు రెన్నాళ్లు మూన్నాళ్లుజూచె కామమ్మ
నాలుగురోజుకు నానవేసినాది ఆకొమ్మ
అయిదోరోజుకు ఆకేరుపడెనూ ఆకొమ్మ
ఆరోరోజుకు బెత్తడుసాగింది ఆకొమ్మ
పెత్తండ్రినామన్న గాపాడవయ్యా యీచెట్టు
ఆరాగిచెట్టుకు అరుగువేసింది కామమ్మ
ఆరాగికొమ్మకు పూతబెట్టింది అంతటనె
మారయ్య అస్తులూ తేరుకొచ్చింది కామమ్మ
కొత్తపిడతలోను హస్తులుంచింది కామమ్మ
ఆరాగికొమ్మకు యేలాడగట్టె కామమ్మ

పడమటిల్లు తాను అలికించినాది కామమ్మ
విసనకఱ్ఱముగ్గు తానువేసింది కామమ్మ
దర్భగడ్డిసాప నట్టింటపరచె కామమ్మ
రావోయిరెడ్డన్న నాచిన్నమరది రెడ్డన్న
లోపలతాళాలె నేనువేస్తాను యింటికిని
బైటతాళాలైన వేయ్యవయ్యా రెడ్డన్న
నేనుతియ్యమన్నప్పుడు తలుపుతియ్యవయ్యా రెడ్డన్న
తాళాలుచేతులు తలకిందబెట్టె కామమ్మ
దర్భగడ్డిమీద పండుకున్నాదిగా కామమ్మ
హరినారాయణన్నది జీవమొదలింది కామమ్మ
ఏడుగళ్ళకు పసిడిబొమ్మాయనేమి కామమ్మ
ఏడుగళ్ళకు చన్నపట్ణమెళ్ళింది కామమ్మ
బొందెయింట్లోను జీవమక్కడా కామమ్మ
చన్నపట్ణములో బాలీసుమేలీసు పిసుగిరివా కామమ్మ
కాసులోకాసు కలలోనుచెప్పెను కామమ్మ
నైనప్ప మొదలారి కలలోనుచెప్ప కామమ్మ
దుబాసికలలోదా జెప్పినాది కామమ్మ
లాడులాదొరగారిపట్టలన్ని పసుపుచేసింది కామమ్మ
వకనాడురెన్నాళ్ళు మూన్నాళ్ళుజూచి దొరగారు
వకనాడుదయ్యమాభూతమాఅని అనిఅడిగినాడుదొరగారు
నేనుదెయ్యానిగానయ్యా భూతానిగాను దొరగారు
మీపెద్దబోయీడు ఘనుడుమారయ్య మారయ్య
ఆరుఏండ్లకొలువు కొలిచిపోలేదా మీవద్ద
మూడునెల్లరజా పుచ్చుకొన్నాడు మీవద్ద
ఏడోఏటనో యింటికొచ్చెనుగా మారయ్య
వస్తానేమారయ్య చనిపోయినాడు యింటొద్ద
ఆమారయ్యభార్యను కామమ్మనేను దొరగారు
నేనుకలకటేరొద్ద శెలవుకెళ్ళాను గుండానికి
నన్నుఏడురోజులదాక తాసీలువేసే ఆదొరా
గొప్పదొరవులని సెలవుకొస్తి దొరగారు
ఆరాత్రిలోను తాచెప్పినాది కామమ్మ

అంతలో దొరగారు మేలుకొన్నాడు దొరగారూ
యెక్కడ జూచినా యెవరు లేరైరి అక్కడను
అప్పుడు దుబాసిని పిలిపించినాడు దొరగారు
అరేయి దేమి చోద్యము వింత చోద్యము దుబాసి
బంగారు బొమ్మయీ కలలోకి వచ్చె కామమ్మ
తెల్లవారి ప్రొద్దున్నే మేజెక్కినారూ దొరలంత
యింగిలీషువారు చెప్పుకున్నారు దొరలంత
మన పెద్ద బోయీడు మారయ్యనంటా వాలీసు
ఆమారయ్య భార్య కామమ్మయేమి కామమ్మ
నాపక్క బట్టాలన్ని పసుపు చేసింది కామమ్మ
అందరికియూ లేజా అగుపడ్డదనిరి దొరలంత
యేమేమి సత్యాలు జూపగలదయ్య కామమ్మ
కోరిన సత్యాలు జూపగలదయ్య కామమ్మ
జగతిలో వీని సత్యం నేచూడవలెను దుబాసి
నాకు ఆరు పండ్లాయెను తమ్ముల్లేల్యాడు దండ్యోకి
వారి తపాలుగా మాకంద లేదూ కామమ్మ
మాతమ్ముడి రాకలు మీకు చెప్పితె కామమ్మ
నీకెక్కడగున్నానికి అడ్డిలేకుండా నేచేతు
పన్నెండు రేవులకు జాబులంపెను కామమ్మ
ఆరాత్రి కలలోను తాచెప్పినావి కామమ్మా
శ్రీరంగ పట్టణము మీదికెళ్ళెనుగా తమ్ముడు
శ్రీరంగ పట్టణము తీసుకొన్నాడు మేడీసు
ఆదివారమునా ప్రొద్దుపొడువ్వాన తమ్ముడు
మీతమ్ముడొచ్చి మిమ్ము కలపేవి దొరగారు
అంతలో దొరగారు నిద్ర మేల్కొనెను దొరగారు
యిదివొక్క పరీక్ష చూతమన్నాడు దొరగారు
బొక్కు మీద ఆరోజు రాసేసినాడు దొరగారు
శ్రీరంగ పట్నము పరుగు వెళ్ళింది కామమ్మ
మేడీసు కలలోను తాజెప్పినాది కామమ్మ
మీయన్న లాటుకు చింతనున్నది దొరగారు
చిన్నపట్నానికి పైనంబు గట్టు దొరగారు

చన్నపట్ణంమీద భ్రాంతిబుట్టించె దొరగారికి
ఆరాత్రిరెండుఝామములను రంపువేసిరిగా అక్కడను
ఆదివారమునాడు తెల్లారినట్లా మేడీను
చన్నపట్ణంలోను రంపువేసిరిగా అక్కడను
దొరలంతలేచి యెదురుగొచ్చిరిగా అప్పుడు
అన్నతమ్ములవారు కౌగలించుకోని ఆదొరలు
చెల్లుచల్లునెకామమ్మ నీకుచెల్లునమ్మ కామమ్మ
కలందానుకాగితం తెప్పించినాచె దొరగారు
పన్నెండు రేవులకు జాబులువ్రాసె దొరగారు
యక్కడగున్నానికి అడ్డిలేక నేను కామమ్మ
ఆవేళమదారనవేళ నిద్రకనిపించె దొరగారికి
మద్యానవేళను కలలోనుచెప్పె కామమ్మా
నన్నుకలకటేరుదొర మహాకష్టపెట్టె దొరగారు
కలకటేరుదొరకు దరఖాస్తువ్రాయి దొరగారు
గుండాపుసామాను పంపించమనెనూ కామమ్మా
మూడుకొయ్యలవాడ ముస్తాబుచేసి దొరగారు
వాడమీదనులయితె కలాసులొద్దూ దొరగారు
రవాణచేసి విడిచిపెట్టండి ఆవాడ
నాసత్యమంటేను సామర్లకోటలో దిగును ఆవాడ
మీరుదొరలును దొరసాలును చూడరమ్మనెను
అంతలోదొరగారు నిద్రలేచెనుగా దొరగారు
ఆడకూతుర్నంత కష్టపట్టెనా ఆకలకటేరు
ఆకలకటేరుదొరకు దరఖాస్తువ్రాసె దొరగారు
మూడుకొయ్యలవాడ బుస్తబుచేసి దొరగారు
మంచిగంధపుచెక్క వాడవేసిరిగా ఆవేళ
కుంకుమపసుపును వాడవేసిరిగా దొరలంత
నూనెసిద్దెలువారు వాడనంపిరిగా ఆవేల
కలాపిలేనిది యెట్లుపోతుంది యీవాడ
సముద్రానతోచి విడిచిపెట్టిరిగా ఆవాడ
కోడిస్తంభంమీద కూర్చున్ననేమీ కామమ్మ
తెల్లవారేవరకు సామర్లకోటలోదిగెను ఆవాడ

చిన్న కామమ్మ కథ.

ఏడోరోజుకు బొందికొచ్చింది ప్రాణముగా
తలుపుతియ్యి రెడ్డన్న తియ్యమనెను కామమ్మ
బైటతాళాలన్ని రెడ్డితీసెనుగా ఆవేళ
లోపలతాళాలు కామమ్మదీసే ఆవేళ
నేనుచన్నపట్నపు సెలవు తెచ్చుకొన్నాను రెడ్డన్న
అంతలోచన్నపట్నం జాబువచ్చిదూకెనుగా అక్కడికి
జాబులుజూచి సంతోషపడిరి ప్రజలంత
పోయిపెద్ద రెడ్డిపాపయ్యను తీసుకొనిరమ్మా రెడ్డన్న
కాళ్లులేనిపాపయ్య యెట్లువస్తుడు కామమ్మ
పోయినఆకులు పుష్పియిచ్చాను పొమ్మనెను
సొప్పానమైనాను పరుగునొచ్చెనుగా రెడ్డన్న
పెద రెడ్డిపాపయ్య వచ్చ్యాడుతుండె అక్కడను
మావదినెకామమ్మ రమ్మన్నదయ్యా పాపయ్య
వంగివంగిసలాము చేస్తవచ్చెనుగ పాపయ్య
నేనుచన్నపట్నానుంచి శెల్వు తెచ్చెను పాపయ్య
పుణ్యానగున్నాలు నాకెందుకయ్యా పాపయ్య
అయిదువరహాలిచ్చి జాగకొన్నాది కామమ్మ
రెండువరహాలిచ్చి త్రవ్వించినాదీ కామమ్మ
కట్టుకున్నాకోక పుష్పర్లకిచ్చె కామమ్మ
కంకణాలజోడు పుష్పర్లకిచ్చెకామమ్మ
తవ్వేటిగుండములో గలవదింపిరిగా ఆవేళ
కామమ్మగున్నాన పటతదంటాను ప్రజలైన
చుట్టుబట్టవారు పొర్లబడ్డానూ ప్రజలంత
తాటిసాగాసీమ ప్రజలువచ్చిరిగా ఆవేళ
యల్నాడుపాల్నాడు జూడవచ్చిరిగా ప్రజలంత
అడవిసీమప్రజలు చూడొచ్చినారూ ఆవేళ
గోదావరినుంచి ప్రజలువచ్చిరిగా ఆవేళ
అంతవెయిలక్షలపదికోట్ల ప్రజలువచ్చినారు ఆవేళ
బంగారుకోటనుంచి రంగమొచ్చెగా ఆవేళ
రాజమంత్రపుత్రాను పోలువచ్చ్యాడు ఆవేళ
చన్నపట్నపుదొరలు వచ్చిదిగినారూ అక్కడను

గంగిరెడ్ల ఆడుతున్నారే అక్కడను
ఆటదాసరివాండ్లు ఆడుతున్నారు అక్కడను
యేడుశివరాత్రిలు సాగినట్లుండె అక్కడను
యేఅగ్నిహోత్రమైన యంటించినారూ గున్నానికి
నూనెసిద్దలను పల్లలపోసిరిగ యీగున్నాన
భగభగభగభగ మండుతున్నాది గుండాము
బాజభజంత్రీలు తేజంబుగనే యీవేళ
గుండంబుచుట్టును తల్యారము వచ్చుతున్నావి ఆవేళ
పాదపాటియెర్రప్ప బెండ్లిబెండ్లాము చిన్నమ్మ
లోవైనమక్కడా గున్నానబడెనూ చిన్నమ్మ
ఆచిన్నమ్మతల్లిని వారాలక్ష్మిలక్ష్మి
చిన్నమ్మసత్యాలువుండంగ బ్రతుకుతున్నాది లక్ష్మి
నాబిడ్డసత్యాలు పోతదంటాను లక్ష్మి
మాదిగవెంగడి యింటికొచ్చింది లక్ష్మి
అయిదువరహాలైన యినామిచ్చింది వెంకడికి
కామమ్మనైనాను కట్టుకట్టా వెంకన్న
యెఱ్ఱమారమ్మాను నేకొచ్చినానె లక్ష్మి
యెవడిచేతిలోనేగె కట్టుపడలేదే లక్ష్మి
రేపుకామమ్మచేతులో పట్టుపడుతానే లక్ష్మి
పంచవన్నెముగ్గులు నట్టింటవేసె వెంకాడు
యెఱ్ఱమారమ్మను పంపుజేసెనుగా వెంకడు
పసుపుకుంకుమలోను పంపుజేసెనుగా వెంకాడు
యీతబుకులయినాను పట్టురిలాలక్ష్మి
కోసెడుమేలనే నిన్నుచూస్తగ కామమ్మ
ఘోషుఘోషునతాను దుఃఖపడుతుంది కామమ్మ
యికనేనుగున్నాన పడనులంటుంది కామమ్మ
వూరిమీదికితాను మళ్లితిరుగునుమట కామమ్మ
బలిమినిగున్నాన బడదోస్తరేమీ గున్నాన
మూడోరోజునా నేనువెళ్లుతాను అక్కడికి
గుండముమీదనే శీలకొట్టిస్తు అక్కడను
కామమ్మసత్యాలు మణగిపోతివిగా లక్ష్మి

సిబిడ్డసత్యాలు ప్రకాసిస్తాదిగా భూమిలో
ఆతబుసుఅయినాను చంకబెట్టుకొని లక్ష్మి
గుండముకాడికి వస్తువున్నాది లక్ష్మి
కొసెకుమేలను లక్ష్మినిచూచె కామమ్మ
చన్నపట్నపు దొరలవద్దకువెళ్లి కామమ్మ
అన్నతబుసులునాకు యిరవుపుట్టించు దొరగారు
ఆమాటలలక్ష్మి తబుసునాకొద్దమనెను కామమ్మ
పసుపుకుంకాలకి అంటులేదని దొరలంత
సుహాప్రభో మెట్టమ్మాను పంపజేసెనుగా వెంకడు
ఆపసుపుకుంకుమ వెంకడుపంపించె ధొరగారు
యీవర్తమాన అబద్ధమనెరి దొరలంత
నామాటకెందుకు కల్లజేసేరు దొరగారూ
బిళ్లబంట్రోతుల పంపించిచూడు వెంకడికి
మచ్చుమీదవాడు పండుకున్నడు వెంకడు
పన్నెండుమందిని పంపించినారూ అక్కడికి
వెంకడుయిల్లయిన ముట్టడేసిరిగా ఆవేళ
పంచవన్నముగ్గులు వేసివున్నావి నట్టింట
మచ్చుమీదవాడు పండుకునివుండె వెంకడు
పండంగలేవంగ నెట్టుకొనివచ్చిరిగా వెంకన్ని
వెంకన్నిచూచి యేమంటుంది కామమ్మ
నాయొక్క వేడుకలు సహించలేక వెంకన్న
మెట్టమూరెమ్మాను పంపుచేస్యావా కుంకుమలో
అయిదువరహాలయిన యినామిచ్చింది లక్ష్మి
కలకాలమూ కు గ్రాపమవుతాదా వెంకన్న
నేనుచేసినపంపైన నిజమన్నాడు వెంకడు
పన్నెండుమంది పయినబడ్డారు వెకండిపైన
స్యాపబెత్తాలతో కొట్టబోతేచూ కామమ్మ
లోనుకొట్టవద్దువాన్ని తిట్టవద్దుఅనెను కామమ్మ
నాలుగుఘడియలు యిక్కడావుండు వెంకన్న
నాయొక్కసంభ్రమములు జూచిపొమ్మనెను కామమ్మ
పంసుటూకులకట్ట చేతికిచ్చింది కామమ్మ

వాడుతాంబూలం వేస్తానుఖుషాగుండె వెంకడు
పదహారుపండ్లూడి క్రిందపడ్డదిగా వెంకడికి
యికనుబుద్ధిగలిగినీవు బ్రతుకుమన్నాది వెంకన్ని
మంచాలవెంకమ్మ చూడొచ్చేనేమి వెంకమ్మ
పన్నెండువరహాల తానొకటిబాయా వెంకమ్మది
యీపాడుపేరంటానికి కేమొస్తినమ్మా నేడైన
యీముండపేరంటాలు పడకుండెనేమి గున్నాన
మాయత్తనూమామ వద్దనగవస్తి నేనైన
మాయింటిమొగవారు వద్దనగవస్తి నేనైన
ఆమాచేటిప్రజలోను యేమంటుంది కామమ్మ
తిట్టకెవెంకమ్మ నీవుతిట్టకమ్మ వెంకమ్మ
నావంటిచెల్లెలు అక్కలులేదా నీకయినా
బిళ్ళబంట్రోతుల పంపించినారా రమ్మాని
నీకుకాటుసిపాయుల పంపించినారా రమ్మాని
నీవువొళ్ళుతెలియక పారేసుకొని వెంకమ్మ
వున్నానకీవేళ నన్నుపట్టవే వెంకమ్మ
ఆటదాసిరివాండ్లు ఆడుతున్నారు అక్కడను
ఆదాడదాసినైన జూస్తవున్నాడు రాజయిన
రాజమంత్రపు కాపురస్తుడైన అతడు ఆరాజు
ఆముత్యాలురాజన్న చెయిబట్టుకొనెను కామమ్మ
చెలిమితోనీకునే చెల్లెనుగానా రాజన్న
నీజిమ్మిచెట్టుక్రింద నానుదొరికింది అన్నయ్యా
వెలవెలబోయినాడు రాజన్నతాను రాజన్న
నీవువెలవెలపోబోకు వెట్రిరాజన్న
నీకుచ్చిళ్ళచెరుగునా మాటవున్నాది రాజన్న
నవ్వుతాఆనాన నాకుయీవయ్యా రాజన్న
కిలకిలాదానవ్వి మాటిప్పినాడు రాజన్న
కామమ్మచేతులో నానువుంచెనుగా రాజన్న
యిందవేవెంకమ్మ నీనానుదొరికె వెంకమ్మ
ఆనాను అప్పుడు కుదువబెట్టింది వెంకమ్మ
మంచిగంధపుచక్క తీసుకొచ్చింది వెంకమ్మ

రెండుసేర్ల పసుపు తీసుకొచ్చింది గుండానికి
ఆవక సేరుకుంకుమ తీసుకొచ్చింది గుండానికి
ఆపసుపుకుంకుమ కనులజూచించి కామమ్మ
నీ పసుపుకుంకానికి వచ్చియన్నానా వెంకమ్మ
తొలిచూరుకుమారుడు నీకుగలిగెనే వెంకమ్మ
మారయ్యపేరుపెట్టి మన్నించిపిలవవే వెంకమ్మ
మలుచూరికిమార్తె నీకుగలిగెనే వెంకమ్మ
కామమ్మపేరుబెట్టి మంచిపిలవవే వెంకమ్మ
ముద్దుకూతురును ముద్దుకొడుకూను వెంకమ్మ
నీగర్భమందున పుడుతారుపోవమ్మా వెంకమ్మ
ఆపాటిభాగ్యము నాకుగలిగితె కామమ్మ
నీకుబంగారువుయ్యాల తొట్లుకావింతు కామమ్మ
నీకువెండితో వుయ్యాల నేనుచేయిస్తు కామమ్మ
నీకురత్నాలవుయ్యాల నేనుచేయిస్తు కామమ్మ
నీకుముత్యాలవుయ్యాల నేనుచేయిస్తు కామమ్మ
పద్దెనిమిదేండ్లాయె పెద్దమనిషియయ్యె వెంకమ్మ
సాష్టాంగమప్పుడు దండంబెట్టె కామమ్మకు
మనివుండగానాకు దండంపెట్టద్దు వెంకమ్మ
నేనుచచ్చినతర్వాత దండంబెట్టండి వెంకమ్మ
నాకుగుండానికిప్పుడు శలవియ్యవయ్య దొరగారు
కట్టుమోతలుయీడ చాలావున్నారు దొరగారికి
కట్టుమోతలువుంటె నీకుభయమేల కామమ్మ
కట్టుమోతలనీవు పట్టియ్యగలవా కామమ్మ
దొంగముచ్చటలనీవు గట్టియ్యగలవా కామమ్మ
యిప్పుడుగుండాన నీవుపడితేను కామమ్మ
ఆనికైనత్య మెట్టుదెలిసేని మాకయిన
జూచేటిప్రజలంత తిరిగిపోతారూ దొరగారు
ఇకమూడురోజులుమీరు ఉండండి ఇక్కడను
నేనుగుండానపడ్డా మూడోనాడేమి దొరగారు
గుండమంతాను చల్లారిపించు ధొరగారు
మారయ్యరుమాల యట్టెవుంటుంది గుండములో

నాదిమూరెడుమైజారు చెరుగువుంటుంగి గుండమున
మంగళసూత్రాన బొందువుంటుంది గుండాన
వకచేతిగాజులు యట్టేవుంటవిగా గుండములో
వక్కాలిమెట్టెలో యట్టేవుండవిగా గుండములో
యఱ్ఱకలువపువ్వు పట్టుకోస్తుంది గుండములో
పువ్వుతీసిమీరు గుంటసుంచండి దొరగారు
పెదరెడ్డిపాపయ్యను పిలిపించిమీరూ దొరగారూ
గున్నాలుయప్పుడు పూడిపించండి దొరగారూ
యీగుండముమీదనే పందిలెయ్యించి దొరగారూ
పండిట్లో యీపువ్వు పూజజేయించు దొరగారూ
యనిచెప్పికామమ్మ స్నానానికెళ్ళె కామమ్మ
స్నానముచేసిరిగా తిరిగివచ్చించి కామమ్మ
యింటింటవిందులు బోంచేసినాది కామమ్మ
యింటింటగోబ్బెర కాయలందింది కామమ్మ
భాజభజంత్రీలు తేటంబుగానె కామమ్మ
పెద్దబజారునా వస్తువున్నాది కామమ్మ
పెత్తండ్రిరామన్న యెదురుగుండొచ్చె రామన్న
ఘోషఘోషాన తాను దుఃఖపడుతాడు రామన్న
యెందుకేడుస్తావు యెత్తిపెదబాబు రామన్న
వింటివామనవి వివరంబుగానూ రామన్న
నాకరువెలో తలితండ్రిలయిపోయినారు పెదబాబు
యతిగలాబానను పెంచినారూ రామన్న
చిన్ననాడయప్పుడు గంగిరెడ్డోళ్ళు రామన్న
పెద్దబజారున ఆడుతుండంగ రామన్న
ఆగంగిరెడ్లవానిండ్లనే జూడబోతి రామన్న
పెత్తల్లి వెంకమ్మ యేమన్నాది నన్నయిన
గుండానపడియేటి పేరంటాలు అనెను పెత్తల్లి
అప్పుడబద్ధమే ఇప్పుడునిబద్ది పెదబాబు
తనయొక్క కోరికలు చెల్లెననిచెప్పూ బాబయ్యా
తనయొక్క ముచ్చటలు తీరెననిచెప్పూ బాబయ్యా
తనయొక్క ఇష్టము యీడేరెననిచెప్పూ రామన్న

తనయొక్క యత్నము సరిపోయెనని చెప్పి పెదబాబు
పుణ్యపుస్నానము తానుఆడెనమ్మ కామమ్మా
జవిరిగుండ్ల పేరువకటి తెలిపింది కామమ్మా
వుత్తాండాలపేరు వకటితెలిపించి కామమ్మా
పసుపుకుంకుమలోను దూసికలిపింది కామమ్మా
మనివుండిబంగారు పంచిపెట్టింది కామమ్మా
పుణ్యపాసిరాడి వస్తువున్నాదిగా కామమ్మా
బాజబాజంత్రీలు తేజంబుగాను కామమ్మా
నేనుగున్నానపడ్డ వేరేమియనేనూ కామమ్మా
నావస్తువాహానాలు యవరిదన్నాది వుండేమి
మాదాసువెంకయ్యను పిలిపించినాడే కామమ్మా
తానుపుట్టిండిపెరిగింది వ్రాయమన్నాది కామమ్మా
కననమేరుపరచి ప్రకాసిచెయ్యి వెంకయ్యా
పాతికెవరహాలు వెంకయ్యాయిచ్చె కామమ్మా
మారయ్యనగలన్ని వెంకయ్యకిచ్చె కామమ్మా
దేశాలుమీద నే ప్రకాస్తిచెయ్యి వెంకయ్యా
అప్పుడుమారయ్య అస్తులువిప్పుకొచ్చింది కామమ్మా
మారయ్యఅస్తులే గున్నానవేసె కామమ్మా
పెదరెడ్డిపాపయ్యనే పిలిపించినాది కామమ్మా
విన్నావాపాపయ్య వివరంబుగానూ పాపయ్య
నాకుపిప్పూనువొద్దయ బోనాలువొద్దు పాపయ్య
నాకుతొమ్మిదంతరాల రథముకట్టించి పాపయ్య
వుత్సవవిగ్రాల చేయించుమీరు పాపయ్య
అంతవేదివాటె తిరునాలచెయ్యి పాపయ్య
కాలేటిసూర్యుడా దండమన్నాది కామమ్మా
నేనుతొక్కినాభూదేవి తోడుగావమ్మా భూదేవి
వేడుకతో వెంకటేశ్వరుని దలంచిందికామమ్మా
ప్రీతితో భీమగానికిమ్రొక్కె కామమ్మా
చూచేటిప్రజలెల్ల గండమన్నాది కామమ్మా
చూచేటిజనులకెల్ల దండమన్నాది కామమ్మా
దొరలంతగట్టున నిల్వపడ్డారే దొరలంత

అందరికివక్కటే సలాముచేసె కామమ్మా
గుప్పించిఆతల్లి గున్నానదూకే కామమ్మా
మంటలోవకర్ఘాము మాటలాడింది కామమ్మా
మెదుగుతడికలవారు తప్పించినారయా గున్నాన
నాలుగోపారి యేమనిపలికే కామమ్మా
కార్తికపున్నాన తిరునాళ్ళనాకు పాపయ్యా
చూడవచ్చినప్రజలు తిరిగివెళ్ళిరిగా ఆవేళ
మూడురోజులదాక దొరలువున్నారు అక్కడను
మూడోనాడైన చల్లారిపించి గున్నాని
మారయ్యారుమాల అట్టేవున్నాదిగా గున్నమిలో
మూరెడుమైజారు అట్టెవున్నాది గున్నములో
మంగళసూత్రాన బొందివున్నాది కామమ్మ
వకచేతిగాజులు వక్కాలమెట్టెలు అట్టెవున్నది గున్నాన
యత్తకలుపపువ్వు పుట్టుకొచ్చింది కామమ్మ
ఆపువ్వుతీసితాను గట్టునవుంచె పాపయ్యా
గున్నముఅప్పుడు పూడిపించెనుగా పాపయ్యా
ఆగున్నముమీదనే పందిలివేసిరిగా అప్పుడే
పందిటఆపువ్వు పూడించినారయా అక్కడను
చెన్నపట్టపుధొరలు తిరిగివెళ్ళిరిగా ఆవేళ
బంగారుకోటకు రంగమొచ్చెనుగా ఆవేళ
కార్తికెపున్నము వెన్నెళ్ళువుండె ఇకనేమి
కరకటేరుధొరకు కండ్లుపోగొట్టె కామమ్మ
కోటలోవస్తారు కండ్లుపోగొట్టె కామమ్మ
ధరఖాస్తుయయా వెళ్ళుతారేమి కలకటేరు
సామర్లకోటలో మకాముజేసే యీవేళ
కామమ్మకప్పుడు సలాముచేసే దొరగారయా
పోయిననాకండ్లు రెండువస్తేను కామమ్మ
పోగానెనాపని మళ్ళివస్తేనూ కామమ్మ
నికుచేవతాళ్లుగొట్టి గుళ్లుకట్టిస్తు కామమ్మా
యీయేడు తిరునాళ్లు నేనుచేయిస్తు కామమ్మా
నెల్లూరికాడికి వెళ్ళేవరకు ధొరగారయా

చిన్నకామమ్మకథ.

దొరకుఅక్కడ కండ్లుయిచ్చిందికామమ్మా
పోయినచెన్నపట్ణవులాడ్లు కలలోనుచెప్పె కామమ్మా
కాకినాడానుంచి వస్తువున్నాడూ కలకటేరు
మునుపటియాపని మళ్లియిప్పించు ధొరగారు
చెన్నపట్ణముతాను వెళ్లెవరకూ కలకటేరు
మూడోనాటికి హాజరుయయినాడూ కలకటేరు
మళ్ళికాకినాడకైనా పైనంబుగట్టె ధొరగారూ
30 రోజులకు సామర్లకోటలో డేరాలువేసె ధొరగారూ
చెల్లునేకామమ్మ నీకుచెల్లునమ్మా కామమ్మా
నీమహిమలునాకు తెలియకపాయా కామమ్మ
కంసాలబత్తుల పిలిపించినారే ఆవేళ
ముప్పైతాళ్ళకు సెలవిచ్చినాడూ ధొరగారూ
మాసమురోజులకు గుడిగట్టినారే పత్తులుగా
పుత్సవవిగ్రహాలు చేయించినారూ ఆవేళ
మంచివారమునాడు ప్రతిష్టచేసి పాపయ్య
తొమ్మిదిరోజులు జాగారమేమిా కామమ్మకు
అన్నప్రధానము చేయించినారూ బ్రాహ్మణులకు
తొమ్మిదంతరాల రథముగట్టించె పాపయ్య
దేశదేశజనులు చూడొచ్చినారూ అక్కడికి
చతుర్ధశినాడు తబాలుయేమిా కామమ్మకు
నిండుపౌర్ణమినాడు రథముతీసిరిగ కామమ్మకు
మూడోనాడుగ నోమునోచ్చారు కామమ్మకు
జూడవచ్చినప్రజలు తిరిగివెళ్లిరిగ ఆవేళ
కామమ్మగుడిచుట్టు తోటవేయించి దొరగారూ
వారికడపాతోటి తరుచుగవేసి అక్కడనూ
మల్లెలుమొల్లెలు పారిజాతివనమూ అక్కడనూ
మంచిచామంతెల వనమువేసిరిగ అక్కడనూ
తెల్లగన్నేరుల వనమువేసిరిగ ఆవేళ
మంచాలవెంకమ్మ గర్భిణితోవుండె అప్పుడు
తొమ్మిదిమాసములు మోసిందియేమిా వెంకమ్మా
ొలిచూరివెంకమ్మ కొడుకునుగనెను వెంకమ్మా

మారయ్యపేరుపెట్టి మన్నించిపిలిచి వెంకమ్మా
మలిచూరుకూతురు గలిగిందియేమీ వెంకమ్మా
కామమ్మపేరుపెట్టి మన్నించిపిలిచె వెంకమ్మా
వారుబంగారువుయ్యాల తొట్లుచేయించి కామమ్మకు
వారురత్నాలవుయ్యాల నాడుచేయించి కామమ్మకు
వారుముత్యాలవుయ్యాల నాడుచేయించి కామమ్మకు
వారురత్నాలవుయ్యాల నదురుజేయించి కామమ్మకు
కుళ్ళోనుఆతొట్లు యూలాడకట్టె వెంకమ్మా
వకనిమ్మపండయ్యి వూగుతుంటుంది కామమ్మా
వకయరటిపండయ్యి వూగుతుంటుంది కామమ్మా
వకద్రాక్షపండయ్యి వూగుతుంటుంది కామమ్మా
వకమామిడిపండయ్యి వూగుతుంటుంది కామమ్మా
యిప్పటికియిప్పటికి వూగుతున్నాది కామమ్మా
కామమ్మచరిత్ర విన్నవారికి భాగ్యములు
తెయ్యగవుండును దీర్ఘాయుస్సు గలుగునెప్పటికి

చిన్నకామమ్మకథ

సంపూర్ణము.

యన్. వి. గోపాల్ అండు కో.,
నెం 37 తిరుప్పళ్లివీధి, సాకారుపేట పోస్టు, మదరాసు.

ఔషధముయొక్క ముఖ్యగమనింపు.

మామందులు చాల ప్రశస్తముగా తయారుచేయబడినది. అందు ల్ల మంచిగుణము నిచ్చునని నొక్కి చెప్పగలము. మార్కెట్టులో అ నేకములగు మందులున్నవి. వాటివలె నీమందులను చూడ నవసరము దు. మామందులు ఒకమారుపయోగించువారికి మందులయొక్క ప్రశస్తత తెలియగలదు. అటులు ఉపయోగించువారికి గుణమియ్యకున్న ందు. వాపసుచేయువారికి మందుఖరీదు తిరిగి పంపివేయబడును.

మనింపుడు! స్త్రీలయొక్క వరప్రసాది!! పరీక్షించి చూడుడు.!

అనేకులు వుపయోగించి యోగ్యతాపత్రము వడసిన

పుత్ర సంతాన సంజీవినూనె,



స్త్రీలయొక్క గర్భమున పురుగులు జేరి ఇంద్రియమును నాశపఱచుటచేతను పదేపదే భోగేచ్ఛ చేయుటవలనను గర్భ గోళమునందు కండపెరిగి రక్తగడ్డ యున్నను, వాయువు పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టి వారు యీనూనెను ఉదయం సాయంకాల ములయందు 1-టి లేక 3-దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు సేవిం చినచో గర్భగోళమునందు ఆరువిధ ములగు రోగములను నివర్తించి ఆ మరు నెలలోనే గర్భమునిలుచును కొందరికి 2-3-నెలలవరకు నిలిచిపిమ్మట పోవు టగలరు అట్టివారికికూడా యీ ఔష ధముపరమ శ్రేష్టమైనది.



ఆర్యబృంద సహోదరులారా! ఈపుత్రసంతాన నూనెనుకొని ఒకపర్యాయము యింటిలో స్త్రీలకు యిచ్చిచూడుడు. ఈపుత్రసంతాననూనె పరమశ్రేష్టమైనది స్త్రీ లిటి వరప్రసాది, పుత్రులు లేనివారికి పుత్రసంతానము కలుగజేసి ఆనందింపజేయు మహ నూనె ఇదియొకటియే యనవచ్చును. సీసా 1-కి 2-0-0

ఇది సేవించువిధము ఔషధముతో పత్రికపంపబడును.

త్వరపడుడు! సకలమైన మేహవ్యాధులు తీరును!! త్వరపడుడు!!!

మేహనివారణి అమృతసంజీవి నూనె.



మిత్రులారా! ఈమేహనివారణిసంజీవినూనె సుమారు 50 సం॥ ముందు హిమాలయపర్వతములయందు ఒక మహారుషివల్ల కనిపెట్ట బడినది ఈఅవుషధము దైవానుగ్రహమువల్ల మాపెద్దలకు వుపదేశింప బడినది. ఈసంజీవినూనె మాచెన్నరాజధానిలో అనేకరోగులకు ఈ నూనె ఆశ్చర్యకరముగా రోగము ఖండించబడినదియీనూనె ఒకసారి మావద్దతీసి సేవించినవారు తమ స్నేహితులకు తెలిపించినందువల్ల వారిమూలముగా మాకు కొన్ని ఆర్డర్లువచ్చుచున్నది. అనేకమైన ఔ షధములవల్ల రోగములు నివారణలేక రోగములచే బాధపడుచు మన స్సురోసి యెట్లును తోచక గొప్ప అవస్థలో చింతించేరోగులకు యీనూనె స్వల్పధరలో తయారుచేయడమైనది.

ఈనూనె కొన్నిశాస్త్రసంబంధమయిన నూటయిరువది పచ్చి మూలికన్ను ఉప్పువగయిరా ఆకుపసరుతో తయారుచేసి అనేకరోగ ములను ఖండించబడిన ముఖ్యమైన అవుషధము యెటువంటి దుర్గుణమైన వ్యాధులున్నూ ఇంకా పలువిధమేహరోగములను భస్మముగా నశింపజేయు సంజీవి అమృతనూనె యనిచెప్పగలదు.

ఈనూనెవల్ల నివారణవ్యాధులవివరం:—కంఠమాల, అర్ధకచ్రలు, కోరుకు, ఆసనసం బంధమయిన మూలవ్యాధులు, పెట్లసవాయి, చిట్లపిరంగి, నల్లమచ్చలు, సవాయి, గ్రంధి, మేహతామర మచ్చలు, మేహదురదలు, గజ్జి, మేహములు, పార్శ్వవాయువు, మేహవా యువు, నూతకజన్ని, కాళ్లుచేతులు పట్టుపట్టుట, ముఖమువుబ్బుట, తెల్లసెగ, పచ్చసెగ, మూత్రములోవచ్చుచెడువ్యాధులు, నడుమునొప్పులు, కుసుమవ్యాధి, అధికమేహమువల్లవచ్చు పచ్చకామిర్లు, మూతకోరుకు యేనుగు కాళ్ళువలెవుబ్బుట మొదలయిన మేహరోగముల ఖండించి రక్తశుద్ధిచేసి జనులు ఆశ్చర్యపడునట్లుగా దేహము సూర్యునివలె తేజస్సును మన్మ ధునివలె పుత్రసంతానమున్ను కలుగజేయును, అవుషధమునకు పత్యనోటీసు బుడ్డితో పంప డును. తమయొక్క వ్యాధి యెన్నిదినములుగా యున్నదిన్ని రోగముయొక్క వివరం తె యపరచవలెను. మీయుత్తరములు రహస్యముగావుంచబడును.

దినములుగడచిన వ్యాధులకు 5 పూటలునూనె	3-0-
సాధారణమయిన వ్యాధులకు 3 పూటలు నూనె	2-0-


వెంట్రుకలు పెరుగు సువాసనచుక్కలు.



యిదిమంచినూనెయందుగాని లేక టెంకాయనూ నెయందు గాని కలిపి ప్రతిదినము కురులకు పూసుకొన్న చొ వచ్చిన ఆకురులు మఱ్ఱిపూడలవలె పెరుగును యివిపూ యుతూవచ్చినను పేనులు, చుండు యివి అన్నియుచెడి కురుపులురాక వేరుకు బలముకలిగించును.

0-1

కన్నడిన్ మ్యాజిక్ లేక రహస్యసిరా.



ఇది అమెరికాదేశమున ప్రఖ్యాతిపొందిన ప్రవీణులవల్ల క్రొత్తగా కనిపెట్టబడినది. ఇతరులు కనుగొనకుండులాగున అంతరంగ రహస్యజాబులు వ్రాయువారికి ఈరహస్యమయిన సిరా మిగుల వుపయోగకరమయినది, అందరికిని ముఖ్యమయినది. ఈసిరాతో వ్రాసిన యేవిషయముచేతను వ్రాసినవిషయములు యెవరును కనుగొన జాలరు. బుడ్డి 1-కి 0-8-0

గోల్డి కత్తినరుకు గాయములకు తైలము.

ఈతైలమును గాయము తగిలినచోట రుద్దినవెంటనే రెండుమూడు దినములకు గాయముమానిపోవును. చీముమొదలైనవిపట్టదు. యెప్పటికిని అందరిగృహమునందుండతగినది. బుడ్డి 1-కి 0-8-0 డజను 5-0-0

కస్తూరి మాత్రలు.

ఈ మాత్రలు జలదోషము జలుబు నీట్లకుతాంబూలముతో చేర్చి పుచ్చుకొనవచ్చును గర్భిణిస్త్రీలు తాంబూలముతో భుజించినయెడల సుఖముగ ప్రసవించుదురు. 0-8-0

సకలవిధ పొడసంహారి.



శరీరము మడతలుగలకంఠము చంక, తొడలుసందు సస్త్రములు ధరించు నడుముభాగము అనగా నడుముచుట్టును, పొత్తికడుపునందును, చిన్నబొబ్బలై పేలి దినదినమునకు వృద్ధియై తీరనితీటగల్గి నిద్రను భంగము చేయునట్టితామర, నేహతామర, మేహకారకతామర, దట్టపుతామర, దక్షిణదేశమునగల పురుగుకాటు మొదలగువాట్లను రెండుదినములలో వున్నచోటుతెలియకమాన్పి సుఖపరచును.

సీసా 1-కి 0-8-0

తామరమందు బుడ్డి 1-కి 0-8-0 డిటో డజను 1-కి 5-0-0

నరసిన వెంట్రుకలను.



5-నిమిషములలో నలుపుచేయు తైలము.

దీనికంటె యెక్కువయగు తైలము భూమండలమునందు మాయొక్క తైలము నెరసిన వెంట్రుకలకుపూసిన 5 నిమిషములలోగా నల్లనివెంట్రుకలనాలనే చేయును మిగుల బలమునిచ్చును దీనిని చరిమినతర్వాత ముఖలక్షణమున్ను కళయున్ను కలుగుటవలన వయోధిక్యముగలవారున్ను యౌవనులవలెకనబడుదురు ఇదినిజము దీనిని ఉపయోగించువిధము మందుతో కూడ పంపెదము. సీసా 1-కి 1-0-0

అమృతసంజీవిలేహ్యం అయఃకాంతసింధూరం.



ఈలేహ్యంవలన కడుపునొప్పి, పక్కశూల, గుల్మవ్యాధి, పాండురోగం, పిత్తరోగం, కామాల, రొమ్ముశూల, ఎక్కిళ్ళు, పైత్యవాయువులు, నోటియందునీపారుట, వాంతి, కండ్లుమంటలు, మలబద్ధక, కడుపులోమంట, కడుపుబ్బుట, దేహమంటలు, సుస్తీ, పైత్తాధిక్యముచే స్వప్నములుకలుగుట, నిద్రరాకుండుట మొదలగుసకలరోగములు 48 దినములుసేవించుటచే తీరి దేహమునకు రక్తముగలిగి ధాతుపుష్టినికలిగించి నిరోగులనుగాచేసి ఆయుర్వృద్ధిని కలిగించుననిచెప్పగలము మోతాదుపూట 1-కి అరతులము పాలు, నెయ్యి కావలసినంత చేర్చుకొనవచ్చును పత్యంలేదు స్త్రీసంభోగము కూడదు.

24 రోజులకు 1-సేరు అమృతసంజీవిలేహ్యం, అయఃకాంతసింధూరం 2-0-0

48 రోజులకు 2-సేర్లు మొత్తంగాతీయువారికి తపాలకర్చులతో 4-0-0

మూలరోగ సంజీవి లేహ్యము.

లోపలిమూలము, బయటమూలము, చీముతోచేరినమూలము, బెల్లమూలము, రక్తమూలము మొదలగు పాతరోగములను సకలవిధ మేహవృష్ణములనున్ను పారదోలును మూలరోగులకు అస్పత్రిలోతీరకున్నను ఈఔషధమువల్ల నివర్తియగును. డబ్బి 2-0-0

సకల మేహరాజ సంజీవి మైనము.




ఈ మహామైనము బహుకాలము దేహములోవూరిన మేహవాయువు మేహరోగమువలనకలిగిన పగుళ్ళు, మేహరణములు, పల్లముడిన పుండ్లు, గ్రంధి, మర్మస్థానమందుగలుగుకొరుకుపుండ్లు చిరకాలము అనేక ఔషధములను సేవించియు తీరని తెలుపు, పసిమి తెలుపు, రక్తతెలుపు, మూత్రద్వారముమంట, అప్పుడప్పుడు లింగముకొనయందు సూదిలోగ్రుచ్చినట్లు సహింపరానిమంట, తొడఅరటి, అనగా తొడయందు అరటికాయవలెగలుగు నానావిధమైన పొడలు ఇత్యాది మేహసంబంధమగు క్రూరవ్యాధులనన్నిటిని 40 రోజులలో ఏఅనుమానములేక ఖండించుటచే దీనికి సకల మేహరాజాంగ సంజీవిమైనమను నామంబు అన్వర్థమయినది.

సకలమేహవ్యాధులను అంతమొందించుటకు ఈమైనము చిన్నడబ్బిలో అయుండినను పైవ్యాధులుంగలవారు నమ్మకముతో సేవించినయెడల దేహములోపల శక్తిని వ్యాపింపజేసి మిక్కిలి శ్రద్ధతో పైవ్యాధులను నివర్తిజేయుటకై ఈపరమాష్కంకణముధరించియున్నదని దృఢముగచెప్పగలము. ఔషధమహిమలువర్ణింప ఈపుస్తకోటిచాలదు. గాన లోకములందలం ఔషధము తెప్పించుటకు నేడే త్వరపడుడు. దీజించి దేహపుష్టి కలుగ చేసుకొనుడు. వేయేల అనుభవించినపిమ్మట గదా దీనిమహిమ తెలియవచ్చును.

... డబ్బీ 1 మండలం 20 దినములకు 3-

గోపాల్స్‌టానిక్కు.

ఆకలిని కలుగజేసి బలమును ఇచ్చునట్టి ఔషధరాజము.



1 గోపాల్స్‌టానిక్కు అను ఔషధము హాయముతోను, పలువిధములగు వనమూలికలచేతను తయారుచేయబడి జనులకు మిక్కిలి వుపయోగకారియగు పరమశ్రేష్టమైన ఔషధరాజము.

2. గోపాల్స్‌టానిక్కు అను ఔషధము బలహీనము, దేహశ్రమ, తలత్రిప్పుట, నపుంసకత్వముతొలగించి దేహమునకు బలమును కలిగించును. మగతనము లేనివారికిగూడ ఈ అవుషధమును పుచ్చుకొనిన లింగమునకు బలమునుకలిగించి ఇంద్రియ పటుత్వమును, దేహదారుఢ్యమును కలుగజేయు గొప్ప అవుషధరాజము.

3 గోపాల్సుటానిక్కు అను అవుషధము జీర్ణశక్తిలేనివారికి ఈ అవుషధము పుచ్చుకొనినతోడనే ఆకలిని కలిగించి యెటువంటి పదార్థమునైనను త్వరలో జీర్ణముకలిగించి రక్తమును వృద్ధిపరచి దేహపటుత్వమును కలిగించు గొప్పదగు అవుషధరాజము.

4 గోపాల్సుటానిక్కు ఈఅవుషధముతో సమానమగు టానిక్కు మరేదియును లేదు. వరములకు బలమును కలుగజేసి వృద్ధులనుసహా పరోవంతులుగ జేయును.

5 ఈఅవుషధము పుచ్చుకొను విధము:—భోజనమునకు ముందు ఈ అవుషధమును కొంత చల్లనినీళ్ళలో అర్థటీస్పూను మొదలు ఒక టీస్పూనువరకు కలిపిపుచ్చుకొనవలయును. దినమునకు 3 పర్యాయములు పుచ్చుకొనవలయును మందుపుచ్చుకొనిన వెంటనే యేదయిన ఆహారమును భుజింపవలయును. దీనికి యేలాటి పథ్యములేదు.

సీసా 1-కి ర్చు 1-8-0

ముఖ్యగమనింపు:—ఈ అవుషధరాజమును విడునక మూడుసీసాలు సేవించిన యేలాటి వ్యాధులను దగ్గరచేరనీయక తొలగించివేయును.

శెగరోగనివారణి.




మూత్రము విడలునపుడు పోట్లు, మంటలు, మూత్రద్వారమునుండి తెల్లగాగాని, పచ్చగాగాని చీమువంటి ద్రవమువెడలుట, పొత్తికడుపు నరములు బిగడీయుటమూత్రకోశమున బొట్లుబొట్లుగా విసర్జనముచేయుట, మూత్రము బొట్లుబొట్లుగావెడలుట మొదలగుగుణములతో నీరోగము ప్రారంభించిన వెంటనే ఈద్రావకము యేదుపూటలుసేవించిన నాళముదగ్గర వుండుమాని చీమువంటిద్రవముకట్టి మూత్రముధారాళముగావెడలును. నాళములయందలి జలమానును ఈ ద్రావకము పాతి శెగరోగములనుగూడ నతిత్వరలో మాన్పును. దీని వెల 1-4-0.

రోగము త్వరలోపూర్తిగకుదురుటకు మూత్రమార్గమును శుభ్రముగానుంచవలయును అందులకుగాను ఆమార్గమున పిచ్చికారుపెట్టికడుగుట యుక్తము, కోరువారలకు పిచ్చికారును అందులకు ఉపయోగించుమందును డైరక్షనుతో 1 రూపాయకు పంపబడును.

హనుమంతసంజీవి లేహ్యమున్ను,

వెండిభస్మముతో.



ఈ దివ్యౌషధము **40** దినములు సేవించినయెడల యవ్వనమున దు కేవలము స్త్రీలోలురై యుండుటచేతను దేహపటుత్వముతప్పి సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాం చ బొత్తిగాలేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపర యౌవ్వనవంతులుగా జేయుటయందు ప్రసిద్ధికెక్కినది, ఈ దివ్యౌ షధము నపుంసకత్వము, త్వరితస్ఖలనము, లింగముయొక్క అశ తను పోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు క గించును. ఈలేహ్యభస్మములు, వృష్ణవాయువు, పార్శ్వవాయువు పిత్తమయికం, నోరూరుట, పసరుబడుట, తలత్రిప్పుట, రొమ్మునొప్పి, కాళ్ళుచేత లుపోట్లు, మేహకోక, అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువును గట్టిపరచి సౌఖ్య మును కలుగజేయును.

20	రోజులకువచ్చు లేహ్యము వెండిభస్మము	**2-0-**
40	రోజులకువచ్చు లేహ్యము వెండిభస్మము పోస్టేజితో. సహా	**4-0**

దృఢ ధాతు కరణి.



ఇది అనేక కారణములచేత శుక్లదోషమేర్పడి దేహస త్వముచెడి జీర్ణశక్తియు సంభోగవాంచయులేక కష్టముతో కా ము గడుపువారిని రక్షించుసంజీవకరణి. ఈలేహ్యము స్త్రీ సంభోగ మును మణివలెపుట్టిపలుచి రతియందు శీఘ్రవీర్యస్ఖలనము పో ట్టును. సకల మేహములు మూలరోగములు, అగ్నిమాంద్య, రోగములు, సోమరితనము, నడుమును కాళ్లునొప్పులు మొద గు బలహీనతచేగలుగు సకల దుర్గుణములను నిశ్శేషముగా ఖం చును. స్త్రీలకుగలుగు తెలుపు, యెరుపుమొదలగు సకలవ్యాధు పోగొట్టును. శరీరబలమును హెచ్చించును. బాలంతనమున నరసిన వెంట్రుకలను నలు యును. ఇంద్రియనష్టములేక పలుచయగుటవలన బలహీనతచే గ్రశించినవారీ దివ్యౌష ము **20** దినములుసేవించిన నత్యాశ్చర్యమగు శుక్లవృద్ధిబొంది నవయౌవనవంతులై సుఖము లనుభవింప శక్తులగుదురు. బాలురు, గర్భిణీస్త్రీలు, వృద్ధులు వ్యాధిలేనివారు సేవించి సంపూర్ణ ధాతువృద్ధిని బొందవచ్చును. ఇవి భుజించుటకు మిగుల రుచికరమ నుండును. ఈదృఢధాతు సంజీవికరణినిసేవించిన మూడవదినమే సంతోషచిత్తులగుద

20 తులములు డబ్బి **2-(**